సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 48 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం | 01.06.2025




# మిస్ వరల్డ్‌గా సుచాత

## అందాల కిరీటం దక్కించుకున్న థాయిలాండ్ యువతి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** 72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని కైవసం చేసుకుంది. 107 దేశాలకు చెందిన అందాల భామలతో పోటీ- పడి సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలిచిన మొదటి థాయ్‌లాండ్ దేశస్తురాలు సుచాత కావటం విశేషం. సుచాత 2003 సెప్టెంబర్ 20న థాయ్‌లాండ్‌లోని పుకెట్‌లో జన్మించింది. కజోన్‌కిట్సకా స్కూల్లో ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసింది. ప్రస్తుతం పాలిటిక్స్, ఇంటర్ నేషనల్ రిలేషన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చేస్తోంది. 2021 నుంచి అందాల పోటీల్లో పాల్గొంటోంది. గతంలో మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ 2024 విజేతగా నిలిచింది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా జరిగాయి. అంతకుముందు ఈ పోటీల్లో టాప్-8 నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్ అయ్యారు. టాప్ 8మందిలో మార్టినిక్, బ్రెజిల్, ఇథియోపియా, నమీబియా, పోలెండ్, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ నిలిచాయి. ఖండాల వారీగా టాప్ ఇద్దరి నుంచి ఒక్కరిని షార్ట్ లిస్ట్ చేశారు. నువ్వు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తావు అని అడిగిన ప్రశ్నకు 45 సెకన్లలో మెరుగైన సమాధానం ఇచ్చిన వారికి నిర్వాహకులు అవకాశం ఇచ్చారు. కంటెస్టెంట్‌ల సమాధానాలకు జడ్జిలు మార్కులు వేశారు.



2 లో

## ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి

# కట్టుబడి ఉన్నాం

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# ఆవిర్భావ ఏర్పాట్లు ముమ్మరం



**పరిశీలించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జూన్ 2వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ, వేడుకలు, ప్రముఖులు, మీడియా, అతిథుల కోసం ఏర్పాటు చేసే సీటింగ్ గ్యాలరీ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. డయాస్, అలంకరణ, మైక్, స్పీకర్స్, తాగునీరు, తదితరాలపై పలు సూచనలు చేశారు. ఈ మేరకు పోలీసుల గౌరవ వందనం, బ్యాండ్, బందోబస్తుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలు అట్టహాసంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపీరామ్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్ రావు, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏవో మన్సూర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.









# ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## ఉప ముఖ్యమంత్రి భట్టి


**భద్రాద్రి, మన చౌరాస్తా :** ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యమన్నారు. వెనుకబడిన వర్గాలను దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తోంది.

ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం చేసింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది. 6.70 లక్షల ఎకరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసింది. పేదలకు పంచిన భూములను వారు దున్నుకోకుండా భారాస ప్రభుత్వం అడ్డుకుంది. గిరిజనుల భూమికి సాగునీటి కోసం 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం రూ.12,500 కోట్లు కేటాయించాం. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ సబ్ ప్లాన్‌ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని భట్టి విక్రమార్క వివరించారు.

# ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష

**హైదరాబాద్, మన చౌరాస్తా :** ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లపై సర్వే పూర్తైందని తెలిపారు. స్థలాలు లేని వారు, స్థలాలు ఉన్న వారు ఇందిరమ్మ ఇల్లు అడుగుతున్నారని తెలిపారు. సన్న బియ్యం ప్రతి వ్యక్తికి ఆరు కిలోల ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక రాజీవ్ యువ వికాసం పథకానికి నగరంలో లక్షా 25 వేల దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. రూ. 55 కోట్లతో వాటర్ డీసిల్టింగ్ పనులు చేస్తున్నట్లు వెల్లడిరచారు. జీహెచ్ఎంసీ తరపున మాన్ సూన్ టీమ్‌లు ఎప్పుడూ అందుబాటులో ఉంటున్నాయని చెప్పారు. 141 వాటర్ ల్యాగింగ్ పాయింట్లు ఉన్నాయని.. గత పదేళ్లలో తాగునీటి కనెక్షన్లు 8 లక్షలు పెరిగినట్లు తెలిపారు. గోదావరి, కృష్ణా నీటిని తీసుకొస్తున్నామన్నారు. ఎక్కువ వాటర్ ట్యాంకర్లు బుక్ చేసుకుంటున్న వారు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఇక 300 గజాలపై ఉన్న ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిధుల సమస్య వేధిస్తున్నా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు మంత్రి తెలిపారు.





# విజృంభిస్తున్న కోవిడ్

## రాజధాని ఢిల్లీలో ముగ్గురు మృతి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** దేశంలో మరోసారి కరోనా మృత్యు ఘంటికలు మోగుతున్నాయి. నిన్నామొన్నటి దాకా స్తబ్ధతగా ఉన్న కోవిడ్ తాజాగా మళ్లీ పడగ విప్పుతోంది. అనేక రాష్ట్రాల్లో మృత్యు ఘంటికలు మోగిస్తోంది. దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 22 మంది చనిపోగా.. దేశ రాజధాని ఢిల్లీలో కోవిడ్ మృతుల సంఖ్య 3కి చేరింది. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 2, 700 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో ప్రజల్లో భయాందోళనలు మొదలయ్యాయి. ప్రస్తుతం కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో తీవ్ర నష్టం జరగడంతో వైద్య శాఖ అప్రమత్తమై.. జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్రాలను అలర్ట్ చేసింది. గత వారం నుంచి ఒక్కసారిగా అమాంతంగా వెయ్యి కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం కేరళలో 1,147 కేసులు నమోదు కాగా.. మహారాష్ట్రలో 424 కేసులు, ఢిల్లీలో 294 కేసులు, గుజరాత్‌లో 223 కేసులు, కర్ణాటక, తమిళనాడులో 148 కేసులు, పశ్చిమ బెంగాల్‌లో 116 కేసులు నమోదయ్యాయి. కేరళలోనే ఎక్కువ ఇన్ఫెక్షన్లు ఉన్నట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా డేటాలో పేర్కొంది. ఇప్పటిదాకా ప్రశాంతంగా కరోనా.. మే 25 నుంచి బాగా ఎక్కువగా ప్రభావం చూపిస్తోందని తెలిపింది. వారంలోనే 5 రెట్లు పెరిగిపోయాయని చెప్పింది. గత 24 గంటల్లో దేశ వ్యాప్తంగా ఏడు మరణాలు నమోదైనట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 22 మంది చనిపోయినట్లు వెల్లడిరచింది. గత 24 గంటల్లో మహారాష్ట్రలో రెండు మరణాలు సంభవించగా.. గుజరాత్, కర్ణాటక, పంజాబ్ మరియు తమిళనాడులో ఒక్కొక్కటి చొప్పున మరణాలు సంభవించాయి. ఇక ఢిల్లీలో తాజాగా కోవిడ్‌తో ఇద్దరు చనిపోయారు. జనవరి నుంచి ఇప్పటి వరకు కరోనాతో చనిపోయిన సంఖ్య ఢిల్లీలో 3కు చేరింది. పేగు సంబంధమైన వ్యాధితో బాధపడుతున్న 60 ఏళ్ల మహిళ, మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న 71 ఏళ్ల వృద్ధుడు ఢల్లీలో చనిపోయినట్లు అధికారులు వెల్లడిరచారు. ఇదిలా ఉంటే కోవిడ్ ప్రభావం తక్కువగానే ఉందని.. పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. కేరళలో ఎక్కువగా పరీక్షలు నిర్వహించడం వల్లే అత్యధిక కేసులు నమోదవుతున్నాయని పేర్కొంది. ప్రస్తుతం లక్షణాలు సాధారణ ఫ్లూ లక్షణాలతో సమానంగా ఉన్నాయని.. కొన్ని లక్షణాల్లో జ్వరం, ముక్కు కారటం, గొంతు నొప్పి, తలనొప్పి, అలసట ఉన్నాయని చెప్పింది. ఇక కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అనేక రాష్ట్రాలు ఆసుపత్రులకు పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, పరీక్షా కిట్లు మరియు వ్యాక్సిన్ల లభ్యతను కొనసాగించాలని ఆదేశించింది. వృద్ధులు, ఇతర వ్యాధులు ఉన్నవారు రద్దీగా ఉండే ప్రాంతాలకు వెళ్లేటప్పుడు మాస్కులు ధరించాలని సూచించింది.

# రామచంద్రపురంలో ఉచిత వైద్య శిబిరం



**బచ్చనపేట, మన చౌరాస్తా :** వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం రామచంద్రపురంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతోశనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలోదాదాపు 520 మంది పైగా పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. గ్రామ ఫౌండేషన్ సభ్యులు ఆముదాల మల్ల రెడ్డి, బోడిగం చంద్ర రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, ఇంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని కోరారు. డాక్టర్ వెంకట్ వైద్య బృందం 22 మంది పాల్గొని పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఆముదాల భూపాల్ రెడ్డి, నూకల నర్సిరెడ్డి, రెడ్డి, యాకుబ్, అవినాష్, మహేంద్రవర్మ, ఉపేందర్, చంద్రమౌళి, రవీందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతు వేదికలో సమన్వయ సమావేశం



**బచ్చనపేట, మన చౌరాస్తా :** మండల ప్రత్యేక అధికారి డి. రామరావు నాయక్ అధ్యక్షతన బచ్చన్నపేట రైతు వేదికలో అన్నిలైన్ డిపార్ట్‌మెంట్ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన అంశాలపై విలువైన సమాచారాన్ని అందించారు. వైద్య అధికారి సీజనల్, వెక్టార్ జనిత వ్యాధుల నివారణపై ఆరోగ్య ఉపన్యాసం ఇచ్చారు. ఎంపీడీవో ఏవి మల్లికార్జున పరిశుభ్రత, స్వచ్ఛతా కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి వెంకట రెడ్డి బడిబాట కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. తహసీల్దార్ పాణి కుమార్ భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి విత్తనాల పంపిణీ వ్యవస్థ గురించి వివరించారు. ఎస్సై అబ్దుల్ హమీద్ శాంతి భద్రతలు, న్యాయ పరిరక్షణ అంశాలపై వివరించారు. కార్యక్రమంలో అన్ని శాఖల ప్రతినిధులు, అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.



## పొగాకు వాడకాలను అడ్డుకోవాలి

జనగామ, మన చౌరాస్తా : పొగాకు వాడకాలను అడ్డుకోవాలని పలువురు డాక్టర్లు అన్నారు. పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం జీజీహెచ్‌లో ర్యాలీ, అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఓ ఎన్‌సీడీ డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ పొగాకు వలన అనార్థాలను ప్రలకు వివరించాలన్నారు. కార్యక్రమం లో డాక్టర్లు కర్ణాకర్ రాజు, మధుకర్, కమలహాసన్‌తో పాటు ఎన్‌సీడీ కోఆర్డినేటర్లు రాజబాబు, బిక్య నాయక్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.







# ధూమపానానికి దూరంగా ఉండాలి

**చిట్యాల, మన చౌరాస్తా :** ధూమపానానికి దూరంగా ఉండి ఉండి ఆరోగ్యవంతంగా జీవించాలని చిట్యాల ఆయుష్ హోమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తయ్యబాక్ కౌసర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా మాస ఉత్సవాల సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యోగపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతినిత్యం ధ్యానం, ప్రాణాయామాలు యోగాసనాలు చేసి వచ్చే వ్యాధుల నుంచి అప్రమత్తంగా ఉంటూ జీవించవచ్చని అన్నారు. కార్యక్రమంలో యోగా ఇన్స్ట్రక్టర్లు కంది బజరంగ్ ప్రసాద్, వైష్ణవి, పీహెచ్‌సీ డాక్టర్ ఈసం వెంకటేశ్వర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్ నర్సింగరావు, ఫార్మసిస్టు సరిత, సరళ, పుష్ప, ఆశా వర్కర్లు జయమ్మ, శైలజ, గీతా, రజిత, సైదమ్మ పాల్గొన్నారు.

# సీపీఐ అంటేనే త్యాగాల పార్టీ

**సీపీఐ సిద్దిపేట కార్యదర్శి మంద పవన్**

చేర్యాల, మన చౌరాస్తా : పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసేది గొప్ప పార్టీ సీపీఐ మాత్రమేనని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. చేర్యాల పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేర్యాల మండల 13వ మహాసభలు చేర్యాల పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని హనుమాన్ టెంపుల్ నుండి సిపిఐ పార్టీ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు ర్యాలీగా బయలుదేరి షాదిఖాన ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు సిపిఐ మండల నాయకుడు కత్తుల భాస్కర్ రెడ్డి, అరిగే కావ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాటి భారత స్వతంత్ర ఉద్యమం నుండి తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో ముఖ్యపాత్ర వహించి పేదోడి నమ్మకాన్ని, పేదోడి ధైర్యానికి నిలువెత్తు రూపకంగా సిపిఐ పార్టీ ఉందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ పూర్వవైభవం తెచ్చే విధంగా అందరూ కష్టపడాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంతంలో జరిగిన అనేక ప్రజా సమస్యలపై, రాజకీయ నాయకులు చేసిన అవినీతి పనులపై, సామాన్య ప్రజల త్రాగు, సాగు, ప్రజాసంక్షేమ పథకాల పంపకాల విషయంలో పేదవారికి ఇండ్ల పట్టాల పంపిణీ, డబల్ బెడ్ రూమ్, కొత్త పెన్షన్లు ఇలా అనేక విషయాల్లో అధికారులతో, నాయకులతో కొట్లాడి పేద ప్రజలకు మేలు చేశామన్నారు. సిపిఐ పార్టీ సాయుధ రైతాంగ పోరాటం తోపాటు ఎంతోమంది పీడిత వర్గాల, బడుగు బలహీన వర్గాల తరపున పోరాటాలు ఈ దేశంలో, రాష్ట్రంలో ఏ పార్టీలు చేయలేదన్నారు. పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసేది ఒక్క సిపిఐ పార్టీ మాత్రమే అని సూర్యచంద్రులు ఉన్నంతవరకు సిపిఐ పార్టీ పేదవారి గుండెల్లో పదిలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, పొన్నబోయిన మమత, కత్తుల భాస్కర్ రెడ్డి, జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్మోహన్, వలబోజు నరసింహాచారి,జెర్రిపోతుల జనార్ధన్, రామగళ్ల నరేష్,అరిగే కావ్య, నంగి కనకయ్య, ఈరి భూమయ్య, గూడెపు సుదర్శన్, పోషబోయిన పరమ శేఖర్, పొన్నబోయిన శ్రీనివాస్, కర్రే అంజనేయులు, సత్తాల మహేష్, పొన్నబోయిన మహేందర్, బూరుగు సత్తయ్య, బండారి సిద్దయ్య, కడుదూరి పుల్లారెడ్డి, ఇర్రి బాల్ రెడ్డి, మనేపల్లి కిష్టయ్య, ఇమ్మడి శ్రీనివాస్, నంగి సత్తయ్య, బంగారు ప్రేమ్ కుమార్, బూర సీతారామయ్య, నంగి అనిల్, చుంచు అశోక్, శెట్టి శ్రీకాంత్, గూడెపు సంతోష, గజ్జల సురేందర్, ఎండి యాసీన్, బస్వరాజు నర్సయ్య, చిగుళ్ల నాగరాజు, ఎనుముల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ ఒకేసారి..

**జనగామ, మన చౌరాస్తా :** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పంపిణీ చేసే సన్న బియ్యం రేషన్ కార్డుల లబ్ధిదారులకు మూడు నెలల గ్రాసాన్ని జూన్ మాసంలోనే అందించనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారిని సరస్వతి తెలిపారు. జిల్లాలోని జూన్, జూలై మాసాతో పాటు ఆగస్టు మాసం సన్న బియ్యం రేషన్ అందిస్తున్నందున రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు జూన్ నెల 1 టవ తేదీ నుంచి 30వ తేదీ లోపు సంబంధిత రేషన్ షాపుల ద్వారా పొందాల్సిందిగా జిల్లా సివిల్ సప్లై అధికారిణి తెలియజేశారు.



## పెళ్లికి ఆర్థిక సాయం

**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన కురాము శంకరమ్మ, రాములు కూతురు కల్పన సాగర్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా రూ.5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్. ఆర్థిక సాయం అందించినందుకు శివకుమార్‌కు గ్రామస్తులందరూ కృతజ్ఞతలు తెలిపారు. వివాహానికి హాజరైన వారిలో పసుల శ్రీనివాస్, పిట్టల ఇస్తారి, కురాము కనకయ్య, కురాము భాస్కర్, పాతకోటి సత్యయ్య, కురాము రాములు, పసుల పరశురాములు, నారాయణ పాల్గొన్నారు.



## వరంగల్‌కు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**బచ్చనపేట, మన చౌరాస్తా:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఢిల్లీలో అవార్డు అందుకొని వరంగల్ గడ్డమీద అడుగుపెడుతున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలకడానికి బచ్చన్నపేట మండలాలనికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. వెళ్లిన వారిలో జనగామ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్ మాదిగ, జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ, బేడ బుడగ జంగాల మండల అధ్యక్షులు సరిపాటి రామదాసు, సీనియర్ నాయకులు నల్ల అంజయ్య, బందరం చిరంజీవి మాదిగ, పాకాల కుమారస్వామి మాదిగ, కొల్లూరు సంపత్ మాదిగ, మోహన్ ఉన్నారు.

# నేనూ కాస్టింగ్ కౌచింగ్‌కు గురయ్యా

## రానానాయుడు నటి సుర్వీన్ చావ్లా కామెంట్స్



ఈ నడుమ చాలా మంది నటీమణులు కాస్టింగ్ కౌచ్ గురించి ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే కదా. ఇప్పుడు తాజాగా మరో నటి ఇలాంటి షాకింగ్ కామెంట్లే చేసింది. దగ్గుబాటి రానా, వెంకటేశ్ నటించిన రానా నాయుడు సిరీస్ అప్పట్లో ఎంత సంచలనం రేపిందో మనకు తెలిసిందే. ఈ సిరీస్ లో నటించిన సుర్వీన్ చావ్లా తాను కూడా లైంగిక వేధింపులు ఎదుర్కొన్నట్టు తెలిపింది. తాను ఎన్నో సినిమాల్లో నటించానని.. కానీ కొందరు మాత్రం తనను ఇబ్బంది పెట్టడానికి ట్రై చేశారంటూ తెలిపింది. నేను అప్పట్లో ఓ సినిమా మీటింగ్ కోసం ఓ డైరెక్టర్ క్యాబిన్ కు వెళ్లాను. మీటింగ్ అయిపోయాక తిరిగి వస్తుండగా ఆ డైరెక్టర్ నన్ను లాగి ముద్దు పెట్టబోయాడు. నేను అతన్ని పక్కకు నెట్టేసి అరిచి అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయాను. ఓ సౌత్ సినిమా డైరెక్టర్ కూడా తనకు కమిట్మెంట్ కోసం అతని ఫ్రెండ్ తో నన్ను అడిగించాడు. ఇలాంటి చాలా సార్లు జరిగాయి. ఒప్పుకోకపోతే నాకు అవకాశాలు కూడా ఇవ్వలేదు. అయినా సరే నేను వారి బెదిరింపులకు లొంగలేదు. అప్పట్లో బాడీ షేమింగ్ కూడా చేశారు. అయినా సరే నేను భయపడలేదు. ఇప్పటికీ నాకు ఇలాంటివి ఎదురవుతుంటాయి. నేను నా ట్యాలెంట్ ను నమ్ముకుని ఇక్కడి దాకా వచ్చాను. అదే నన్ను ముందుకు తీసుకెళ్తోంది' అంటూ తెలిపింది ఈ బ్యూటీ.

# రీ రిలీజ్‌లోనూ ఖలేజా

## తొలిరోజు ఐదుకోట్ల ఆదాయం రాక




మహేశ్ బాబు రీ రిలీజ్ ట్రెండ్ లో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఆయన నటించిన ఖలేజా మూవీ మే 30న రీ రిఈజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా గ్రాస్ తో వసూళ్లు సాధించింది. రీ రిలీజ్ లో రూ.5 కోట్లకు మించి వసూళ్లు చేసిన నాలుగో సినిమాగా నిలిచింది. గబ్బర్ సింగ్, మురారి, బిజినెస్ సినిమాలు ఇప్పటికే ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించాయి. ఇప్పుడు ఆ లిస్టులో ఖలేజా సినిమా కూడా చేరిపోయింది. అయితే గబ్బర్ సింగ్ సినిమానే డే 1 కలెక్షన్లలో టాప్ లో కొనసాగుతోంది. ఆ తర్వాత మూడు సినిమాలు మహేశ్ వే కావడం విశేషం. ఖలేజా సినిమా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వచ్చింది. ఓ ఊరి సమస్యను తీర్చేందుకు మహేశ్ ఎలా వెళ్లాడు.. ఏం చేశాడు అనేది నమ్మకాలకు లింక్ పెడుతూ త్రివిక్రమ్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో అనుష్క శెట్టి హీరోయిన్ గా చేసింది. ఈ సినిమాకు కల్ట్ ఫ్యాన్ బేస్ ఉంది. అప్పట్లో కలెక్షన్ల పరంగా అనుకున్నంత సాధించలేకపోయినా.. ఇప్పుడు మాత్రం మంచి కలెక్షన్లు వసూలు చేసింది.

# శ్రీలీల ఎంగేజ్‌మెంట్.. అయ్యిందా..!

## ఫొటోలను చూసి కామెంట్స్

అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత స్టార్ హీరోలతో పలు సినిమాలు చేసి మెప్పించింది. అయితే కొంత కాలంగా శ్రీలీలకి పెద్ద హిట్ అనేది లేదు. టాలీవుడ్‌లో అవకాశాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో బాలీవుడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటుంది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల ఒక సినిమా చేస్తున్నట్టు- సమాచారం. మరోవైపు ఆయనతో కలిసి ముంబై రోడ్లపై చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య ప్రేమ నడుస్తుందనే ప్రచారం ఉంది. ఓ ఫ్యామిలీ ఫంక్షన్లో అయితే శ్రీలీల అండ్ ఫ్యామిలీ.. కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీతో కలిసి సందడి చేయడం కూడా అనేక అనుమానాలు కలిగించింది. ఇక తాజాగా శ్రీలీలకి సంబంధించిన కొన్ని పిక్స్ ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఇందులో తన చెంపల మీద పసుపు పూసి కొందరు ఆశీర్వదిస్తున్నట్లు- కనిపిస్తుంది. ఈరోజు నాకు బిగ్ డే అంటూనే పూర్తి వివరాలు కమింగ్ సూన్ అంటూ హిట్ ఇవ్వడంతో శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అయిందంటూ కొందరు చెప్పకొస్తున్నారు. అయితే ఇది వాణిజ్య ప్రకటనకి సంబంధించినది అయి ఉండొచ్చు, లేదంటే శ్రీలీల ఇంట జరిగిన ఏదైన వేడుకకి సంబంధించిన పిక్స్ అయి ఉండొచ్చు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. శ్రీలీల ఇంట ఏ వేడుక చేసిన చాలా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. వచ్చే నెలలో ఆమె పుట్టిన రోజు ఉండడంతో ఇలా సంప్రదాయబద్ధంగా జరిపి ఉంటారని ముచ్చటించుకుంటున్నారు.

